# దళిత బాంధవుడు

# రేగాకే మా మద్దతు

## రేగాతో కలిసి నడుస్తామని కదిలివచ్చిన దళిత సంఘాలు

- బడుగుల బతుకులు మార్చిన దళిత బందు
- చితికిన దళిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ భరోసా
- పినపాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ తో దళితుల జీవితాల్లో వెలుగులు
- 100% దళిత అమలు చేస్తామన్న ప్రకటన స్వాగతిస్తున్నాం..
- మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్
- రేగా కాంతారావును కర్నే మురళి ఆధ్వర్యంలో కలిసి పూల బొకే.. శాలువా కప్పి సత్కారం..
- పినపాక నియోజకవర్గం దళిత సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం
- బిఆర్ఎస్ అభ్యర్థి రేగా గెలుపునకు శ్రమించాలని పిలుపు

**పినపాక, నవంబర్25(కెరటం ప్రతినిధి)**

ఒక్క హుజూరాబాద్ లోనే కాదు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించి నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దళిత బంధు అమలయ్యేలా సీఎం కేసీఆర్ తో మాట్లాడి దళితుల పక్షాన నిలబడిన దళిత బాంధవుడు ప్రభుత్వ విప్, టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుకు దళిత సంఘాల తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును అశ్వాపురం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పినపాక నియోజకవర్గంలోని దళిత సంఘాల నాయకులతో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్క దళిత సోదరులు రేగా కాంతారావుకు మద్దతు తెలిపి ఆయన గెలుపునకు శ్రమించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా పూక రవీందర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సాధించిన నాటి నుండి నేటి వరకు దళితుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని, దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయి తప్ప వారి సంక్షేమానికి కృషి చేసింది శూన్యమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చి బడుగుల బతుకులు మార్చారని తెలిపారు. ఏండ్ల నుండి చితికిన దళిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ భరోసా కల్పించారని, పినపాక నియోజకవర్గంలో టిఆర్ఎస్ తో దళితుల జీవితాల్లో వెలుగులు నిండబోతున్నాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100% దళిత బంధు అమలు చేస్తామన్న ప్రకటన గొప్ప విషయమన్నారు. దళిత కుటుంబాలు వెలుగులు నింపిన టిఆర్ఎస్ ప్రభుత్వం మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పినపాక నియోజకవర్గంలో రేగా కాంతారావు గెలుపునకు పాటుపడతామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకొచ్చిన ఆదివాసి బిడ్డ రేగా కాంతారావు మాత్రమేనని, దళితులకు ఆత్మగౌరవాన్ని, ఆర్థిక వృద్ధి సాధించేందుకు రేగా కాంతారావు చేసిన కృషి అనిర్వచనీయమని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కవల నాగేష్, మణుగూరు మండల అధ్యక్షులు ఎడెల్లి భవాని శంకర్, మణుగూరు టౌన్ అధ్యక్షులు పట్టా భిక్షపతి, పల్లంటి సతీష్, రాము, సాయి, శ్రీరామ్, బ్రహ్మం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.







## బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుపుతాం

### కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

**హైదరాబాద్, నవంబర్ 25(కెరటం ప్రతినిధి)**

తెలంగాణాలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, భారతీయ జనతా పార్టీ వీటిపై నిష్పక్షపాత దర్యాప్తు చేయనుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలిపారు. ఎమ్మెల్యే టికెట్లను కేసీఆర్ అమ్ముకున్నారని ఆరోపించారు. ఇటీవల జనగాం, కోరుట్లలో జరిగిన బహిరంగ సభలలో ఆయన మాట్లాడుతూ ఆయన అవినీతి పరాకాష్టకు చేరిందనడానికి మిషన్ భగీరథ, పాస్‌పోర్ట్, మియాపూర్ భూమి, ఔటర్ రింగ్ రోడ్, కాళేశ్వరం, మద్యం, గ్రానైట్, మిషన్ కాకతీయే నిదర్శనమన్నారు. శాసన సభ్యులు భూకబ్జా వివాదాల్లో చిక్కుకున్నారని పేర్కొన్నారు. అయితే, భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ అన్నారు. రైతులకు ఎకరాకు రూ.3,500 రూపాయల సబ్సిడీ ఇవ్వనుందని చెప్పారు. మతం ఆధారంగా ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలనే కేసీఆర్ నిర్ణయం సరికాదన్నారు. ప్రధానమంత్రి



నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల కేటాయింపులను పెంచనున్నామని చెప్పారు. అయో ధ్యలో 'రామ మందిరం' నిర్మాణంలో ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేయడం ద్వారా మోడీ నాయకత్వంలో రాష్ట్ర, దేశ అభివృద్ధికి మద్దతు తెలిపినట్టన్నారు. తెలంగాణాలో కేసీఆర్ పని అయిపోయిందన్నారు. కొత్త శకానికి నాంది పలకాలన్నారు. ఈ ప్రభుత్వం చేసిన ప్రతి స్కామ్‌కు ఇప్పటి పాలక ప్రభుత్వాన్ని బాధ్యులను చేయాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. తెలంగా ణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్వచ్ఛమైన, సమర్థవంతమైన ప్రభుత్వాన్ని అందించగల సామర్థ్యం ఉన్న భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని అభ్యర్థించారు.



### కూనంనేని గెలుపు ద్వారా

## దొరల రాజ్యానికి బుద్ధి చెపుదాం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం, నవంబర్25(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్, సిపిఎం, జనసమితి బలపరిచిన కొత్తగూడెం సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నర ఏళ్లుగా అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న కెసిఆర్ దొరకు బుద్ధి చెప్పాలని కొత్తగూడెం నియోజకవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. సుజాతనగర్ మండలం నాయకులగూడెం, వేపలగడ్డ గ్రామాల్లో కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.